# మనిషీ! నీ పుట్టుక ఎంత అద్భుతం



# మనిషీ! నీ పుట్టుక ఎంత అద్భుతం!!

మూలం:

ఖుర్ఆన్ అవగాహనం

ప్రకాశకులు

**తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్**

సందేశ భవనం, లక్కడ్‌కోట్,

ఛత్తాబజార్, హైదరాబాద్ – 500 002

ఫోన్ : 040–24576237, 24564583

e-mail : geeturaiweekly@gmail.com

**Manishee! Nee Puttuka enta Adbhutam (Telugu)**

**TIP Series No. 353**

*All Rights Reserved with Publishers*


| | | |
|---|---|---|
| 1st Edition | : | September 2023 |
| Copies | : | 1000 |
| **Price** | : | **Rs.30** |
| Publishers | : | **Telugu Islamic Publications Trust**<br>Sandesha Bhavanam, Lakkadkote,<br>Chatta Bazar, Hyderabad- 500 002<br>Ph.040-24576237, 24564583<br>e-mail : geeturaiweekly@gmail.com |
| Printed at | : | **Cosmic Printers**<br>Sandesha Bhavanam, Lakkadkote,<br>Chatta Bazar, Hyderabad- 500 002. |

అనంత కరుణామయుడు, అపారకృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

# మనిషీ! నీ పుట్టుక ఎంత అద్భుతం!!

జనులారా, మీకు మరణానంతర జీవితం పట్ల ఏమయినా అను మానం ఉంటే, మీరు తెలుసుకోవాలి, మేము మిమ్మల్ని మట్టితో పుట్టిం చాము, తరువాత ఇంద్రియ బిందువుతో,[1] పిదప నెత్తుటి ముద్దతో, ఆపైన కండ ముక్కతో– అది రూపం కలదీ, రూపం లేనిదీ.[2] (ఇదంతా మేము చెబుతున్నది) మీకు యదార్థాన్ని విశదపరచాలని మాత్రమే. మేము కోరు కున్న బిందువును ఒక నిర్ణీత వ్యవధి వరకు గర్భంలో నిలువనిస్తాము, తరువాత మిమ్మల్ని ఒక శిశువు రూపంలో వెలికి తీసుకువస్తాము, (తరువాత మిమ్మల్ని పోషిస్తాము) అలా మీరు మీ పూర్ణ యవ్వనానికి చేరాలని. మీలో ఎవరయినా ముందే తిరిగి వెనక్కి రప్పించుకోబడతాడు, మరెవరయినా కడు హీనమయిన వయో స్థితికి మళ్ళించబడతాడు, అది, అన్నీ తెలుసుకున్న తరువాతనూ ఏమీ తెలియని స్థితి.[3] మీరు చూస్తూనే ఉంటారు, నేల ఎండి బీడుపడిపోయింది, మేము దానిపైన వాన కురిపించామో లేదో అది అకస్మాత్తుగా పులకించింది, ఉబికిపోయింది, అది అన్ని రకాల సొగసైన సస్యసంపదల్ని పొరలించడం మొదలెట్టింది. ఇదంతా సంభవమవడానికి కారణం, అల్లాహ్ మాత్రమే సత్యం కావడం[4] ఆయన

**చనిపోయిన వారిని బ్రతికిస్తాడు, ఆయన ప్రతిదీ చేయగల సమర్థుడు, ఇంకా, ఇది (ఒక నిదర్శనం) ప్రళయ ఘడియ వచ్చి తీరుతుందనడానికి, ఇందులో శంకించడానికి ఏ ఆస్కారమూ లేదు, సమాధులలోకి చేరిన వారిని అల్లాహ్ తప్ప కుండా లేపి ప్రభవింపజేస్తాడు.[5]** ***(22 హజ్ : 4-7)***

## భావార్థం :

1. ప్రతి మానవుడు ఏ పదార్థాలతో నిర్మించబడతాడో అవన్నీ భూమి నుండి పరిగ్రహించబడినవే, అయితే ఈ సృష్టి క్రియను ఇంద్రియ బిందువుతో ప్రారంభించడం జరుగుతుంది. లేదా దీనికి మరో భావం, మానవాళి ప్రారంభ మయింది ఆదమ్ (అలైహిస్సలామ్) ద్వారా, ఆయన నేరుగా మట్టితోనే నిర్మించబడ్డారు, తరువాత మానవ సంతానపరంపర ఇంద్రియ బిందువుతో కొనసాగింది. అస్‌సజ్దా సూరాలో ఉన్నట్లు, "మానవ సృష్టి మట్టితో ప్రారంభిం చాడు, తరువాత అతని సంతానాన్ని అతి హీనమయిన నీటి రూపంలో వెలువడే ఒక సారముతో కొనసాగించాడు." *(32. అస్‌సజ్దా : 7,8)*

2. తల్లి గర్భంలో శిశువుకు సంభవించే విభిన్న దశల పట్ల సంకేతమిది. నేడు కేవలం శక్తిమంతమయిన సూక్ష్మదర్శినీల ద్వారా మాత్రమే తెలుసుకోగల వివరాలు ఇందులో లేవు. ఆనాటి పల్లెవాసులకు కూడా తెలిసిన పెద్దపెద్ద మార్పులను మాత్రమే ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. అంటే గర్భధారణ జరిగిన తరువాత అది ప్రారంభంలో కరుడుగట్టిన నెత్తుటి ముద్దలా ఉంటుంది, తరువాత అదొక మాంసపు కండరంలా తయారవుతుంది, అందులో మొదట రూపురేఖలేమీ ఉండవు, ఆ తరువాత మానవాకారం స్పష్టమవుతూ ఉంటుంది. గర్భస్రావం జరిగిన విభిన్న స్థితుల్లో మానవ సృజనకు సంబంధించిన ఈ దశలన్నీ జనుల పరిశీలనలో వస్తాయి గనక వీటి పట్ల సంకేతప్రాయంగా తెలుపడం జరిగింది. ఈ మాత్రం అర్థం చేసుకునేందుకు భ్రూణ శాస్త్ర పరిశోధనలు ఆనాడూ అవసరం లేకపోయాయి, నేడూ వాటి అవసరం లేదు.

3. అంటే, పండు ముసలితనం. అందులో మనిషి తన శరీరంపైనే పట్టుకోల్పోతాడు, స్పృహ కూడా ఉండదు. ఇతరులకు బుద్ధి చెప్పే వ్యక్తి ముసలివాడయి చిన్న పిల్లవానికి పోలిన స్థితిలోకి జారి పోతాడు. తన జ్ఞానం, తెలివి, అనుభవం

ప్రపంచం చూశానన్న ధీమా పట్ల అతనికి ఎంతో గర్వముండేది. అదంతా ఇలా తెలివిలేమి స్థితిగా మారిపోతుంది. కడకు ఏమీ తెలియని వానిగా రూపొందుతాడు. చిన్న పిల్లలు సయితం అతని మాటలకు నవ్వుకుంటారు.

4. ఈ వచనక్రమంలో ఈ మాట మూడు అర్థాలనిస్తోంది. ఒకటి, అల్లాహ్ మాత్రమే సత్యవంతుడు, మరణానంతరం తిరిగి జీవితం లభించే అవకాశమే లేదన్న మీ ఈ అనుమానం కేవలం అసత్యమయినది, నిరాధారమయినది. రెండు, అల్లాహ్ అస్తిత్వం కేవలం ఊహా ప్రధానమయిన ఉనికి కాదు, ఏవో కొన్ని హేతుబద్ధమయిన చిక్కుల్ని దూరం చేయడానికి మాత్రమే ఒప్పుకున్న కల్పన అంతకన్నా కాదు. ఆయన కేవలం తాత్వికులు సృష్టించుకున్న ఉనికి పట్టుకు మూలకారకుడు, కారకహేతువు (First Cause) మాత్రమే కూడా కాదు, ఆయన వాస్తవ సాధికార క్రియాశీల కర్త, ఆయన అనుక్షణం తన శక్తి, సంకల్పం, జ్ఞానం, వివేచనల ద్వారా విశ్వం మొత్తాన్నీ, అందులోని ఒక్కొక్క పదార్థాన్నీ నడిపిస్తున్నాడు. మూడు, ఆయనేదో ఆటగాడు కాదు, ఏదో కాలక్షేపానికి ఆటబొమ్మలు చేసి మళ్ళీ విరగ్గొట్టి మట్టిలో కలిపివేయడానికి. ఆయన సత్యం, ఆయన చేసే పనులన్నీ గంభీరమయినవి, లక్ష్య విహితమయినవి, వివేచనా సహితమయినవయి ఉంటాయి.

5. ఈ ఆయత్‌లలో మానవ పుట్టుకకు సంబంధించిన విభిన్న తీరుతెన్నులు, నేలపైన కురిసే వాన ప్రభావాలు, వృక్షరాశి పుట్టుక –ఈ మూడింటినీ అయిదు వాస్తవాలను సూచించే నిదర్శనాలుగా, ఆధారాలుగా నిర్ణయించడం జరిగింది:

1) అల్లాహ్ మాత్రమే సత్యం.

2) ఆయన మృతులను బ్రతికిస్తాడు.

3) ఆయన ప్రతి దానిపైనా అధికారం కలవాడు.

4) ప్రళయ ఘడియ వచ్చి తీరుతుంది.

5) మరణించిన వారినందరినీ అల్లాహ్ తప్పనిసరిగా బ్రతికించి లేపుతాడు.

పైన పేర్కొన్న ఆధారాలు ఈ అయిదు సత్యాలను ఎలా సూచిస్తాయో పరిశీలిద్దాము.

విశ్వ వ్యవస్థనంతటినీ వదలి మనిషి కేవలం తన పుట్టుకను మాత్రమే పరిశీలించినా తెలిసిపోతుంది: అల్లాహ్ చేసే వాస్తవ కార్యనిర్వహణ ఒక్కొక్క మానవుని వ్యక్తిత్వంలో అనుక్షణం ఆచరణాత్మకంగా క్రియాశీలమయి ఉంది. ప్రతి ఒక్కరి ఉనికి, పెరుగుదల ఒక్కొక్క దశ ఆయన సంకల్పపూర్వకమయిన నిర్ణయంపైనే నెరవేరుతుంది. ఇదంతా ఒక క్రమబద్ధమయిన నియమం ప్రకారం జరుగుతుందని కొందరు అంటారు. దీన్ని ఒక గుడ్డిది, చెవిటిది, బుద్ధిలేనిది, సంకల్ప శూన్యమయినదయిన 'ప్రకృతి' నడిపిస్తోందనీ అంటారు. కాని వారు కళ్ళు తెరచి చూస్తే వారికీ కనిపిస్తుంది– ఒక్కొక్క మానవుడు ఏ విధంగానయితే ఉనికిలోకి వస్తాడో, అతడు ఏ విధంగా తన ఉనికికి సంబంధించిన విభిన్న దశలను దాటి వెడతాడో, పరిశీలిస్తే ఈ ప్రక్రియలో ఒక వివేచనా సంపన్నుడు, సర్వశక్తిమాన్యుడు చేసే సంకల్ప పూర్వకమయిన నిర్ణయం ఎంత గొప్పగా పని చేస్తున్నదో తెలుస్తుంది. మనిషి తినే ఆహారంలో ఎక్కడా మానవ 'బీజం' ఉండదు. అంతేకాదు, అందులో మానవ ఉనికిలోని ప్రత్యేకతల్ని పుట్టించే ఏ పదార్థమూ ఉండదు. ఈ ఆహారం దేహంలోకి చేరి ఒక్కచోట రోమాలుగా మారితే మరో చోట కండరాలు, ఎముకలుగా రూపొందుతుంది. ఓ ప్రత్యేకమయిన చోట చేరి అదే రేతస్సుగా మారుతుంది. అందులో మానవునిగా రూపొందగలిగే సామర్థ్యంగల బీజాలుంటాయి. ఈ బీజాలు ఎంతో అధికంగా ఉంటాయి, ఒకసారి ఒక పురుషుడు స్కలించే వీర్యంలో ఎన్నో కోట్ల బీజా లుంటాయి. వాటిలో ప్రతి ఒక్కటీ స్త్రీ అండంతో కలిసి మానవునిగా రూపొందే యోగ్యత కలిగి ఉంటుంది. కాని ఓ వివేకవంతుడు, శక్తిమంతుడు, పరమాధికార సత్తా నిర్ణయానుసారం ఈ అసంఖ్యాక అభ్యర్థుల్లో ఏదో ఒక్కదాన్నే ఓ ప్రత్యేక సందర్భంలో ఎన్నుకుని స్త్రీ అండంతో కలిసే అవకాశం ఇవ్వబడుతుంది. ఈ విధంగా గర్భధారణ జరుగుతుంది. ఈ గర్భధారణ సమయంలో పురుషుని బీజం, స్త్రీ అండంలోని కణాలు (Egg Cell) కలిసినందువల్ల ప్రారంభంలో ఉనికిలోకి వచ్చే పదార్థం ఎంత చిన్నదిగా ఉంటుందంటే, సూక్ష్మదర్శిని ద్వారా తప్ప దాన్ని చూడటం సాధ్యపడదు. ఈ అల్పమయిన పదార్థం 9 నెలల కొన్ని దినాలు గర్భంలో పోషణ పొంది ఎన్నో దశలను దాటి ఒక సజీవ మానవ రూపం ధరిస్తుంది. ఆ దశల్ని

ప్రతిదాన్ని సవివరంగా పరిశీలిస్తే మీ ఆంతర్యం సాక్ష్యం పలుకుతుంది– ఇక్కడ, ఒక కార్యతత్పరతగల వివేచనాపరుని సంకల్ప పూర్వకమయిన నిర్ణయం అనుక్షణం క్రియాశీలమయి ఉందని.

ఆ వివేచనాపరుడే నిర్ణయిస్తాడు – దేన్ని పరిపూర్ణం చేయాలో, దేన్ని రక్తపు ముద్ద రూపంలోనో లేదా మాంసపు ముద్ద రూపంలోనో లేదా అసంపూర్ణ శిశువు రూపంలోనో స్రవింపజేయాలని. ఆయనే నిర్ణయిస్తాడు– ఎవరిని సజీవంగా వెలికితీయాలో మరెవరిని మృతరూపంలో తీయాలో, ఎవరిని సాధారణ మానవుని రూపంలోనూ మానవ నిర్మాణంలోనూ పుట్టించాలో, మరెవరికి అగణ్యమయిన అసాధారణ రూపాల్లో ఏ ప్రత్యేక రూపం ఇవ్వాలో, ఎవరిని సవ్యంగా సంపూర్ణంగా పుట్టించాలో మరెవరిని గుడ్డివానిగా, చెవిటి, మూగ వానిగా, కుంటివానిగా తొంటి వానిగా పుట్టించాలో ఎవరిని అంద మయిన వానిగా మరెవరిని అంద విహీనమయిన వానిగా చేయాలో ఎవరిని పురుషుడుగా చేయాలో ఎవరిని స్త్రీగా మలచాలో ఎవరిని ఉన్నతమయిన శక్తి సామర్థ్యాలు ప్రసాదించి పంపాలో, ఎవరిని సోమరిపోతుగా, మందబుద్ధిగా పుట్టించాలో ఆయనే నిర్ణయిస్తాడు. ఈ సృజన, రూపకల్పనల ప్రక్రియ, అనుదినం కోటాను కోట్ల మహిళల గర్భాలలో సాగుతూ ఉంటుంది. ఈ సమయంలో ఎప్పుడయినా, ఏ దశలోనయినా ఒక్క దైవం తప్ప మరెవ్వరూ, ప్రపంచంలోని మరే శక్తీ ఏ మాత్రం జోక్యం చేసుకోజాలదు. అంతేకాదు, ఏ కడుపులో ఏమి జరుగుతున్నదో, ఏమి రూపొంది వెలికి రానున్నదో కూడా ఎవ్వరికీ తెలియదు. వాస్తవానికి మానవ జనావళి భవితవ్య నిర్ణయాలు, కనీసం 90 శాతం, ఈ దశల్లోనే నిశ్చయమయిపోతాయి. అప్పుడే వ్యక్తుల భవిష్యత్తు మాత్రమే కాదు, జాతులు, యావత్తు మానవాళి భవిష్యత్తును సౌభాగ్య రూపంలోనో దౌర్భాగ్యంగానో నిర్మించడం జరుగుతుంది. ఆ తరువాత ప్రపం చంలో కాలిడే పిల్లల్లో ప్రతి ఒక్కని గురించి నిర్ణయించేదెవరు– ఎవరు తొలి శ్వాస పీల్చగానే అంతమవ్వాలని, ఎవరు పెరిగి యవ్వనుడవ్వాలని, మరెవ్వరు ప్రపంచాన్ని రెండు చేతులా బాపుకోవాలని తేల్చేదెవరు? ఇక్కడా ఒక సర్వాధికృత గల సంకల్పం క్రియాశీలమయి ఉంది. బాగా పరిశీలిస్తే దాని కార్యశీలత ఒక విశ్వవ్యాప్తమయిన విజ్ఞత, వివేచన, పథకం ఆధారంగా రూపొంది ఉందని ద్యోతకమవుతుంది. తదనుగుణంగా ఆ సంకల్పం వ్యక్తులకే కాదు,

జాతులకు, దేశాలకు కూడా అదృష్టాలనూ నిర్ణయిస్తుందని బోధపడుతుంది. ఇదంతా గమనించిన తరువాత కూడా ఎవరికయినా అల్లాహ్ 'సత్యం' అవడంలోనూ, అల్లాహ్ మాత్రమే 'సత్యం' అనడంలోనూ అనుమానం మిగిలి ఉన్నట్లయితే నిస్సందేహంగా అతను బుద్ధిపరంగా అంధుడనే అనవలసివస్తుంది.

ఈ ప్రస్తుత నిదర్శనాల ద్వారా రుజువయ్యే రెండవ విషయం, 'అల్లాహ్, చనిపోయిన వారిని బ్రతికిస్తాడు' అన్నది. అల్లాహ్ ఎప్పుడో మృతులను బ్రతికించ నున్నాడన్న విషయం విని జనులకు ఆశ్చర్యం కలుగుతుంది. కాని వారు కళ్ళుతెరచి చూసినట్లయితే ఆయన అనునిత్యం మృతులను బ్రతికిస్తూ ఉన్నా డని చూడగలుగుతారు. మీ శరీర నిర్మాణం జరిగిన పదార్థాలు, శరీర పోషణ జరిపే ఆహార పదార్థాలను విశ్లేషించి చూడండి. అందులో బొగ్గు, లోహం, సున్నం, లవణాలు, వాయువులు, ఇంకా ఇలాంటివే మరికొన్ని పదార్థా లుంటాయి. వీటిలో దేనిలోనూ 'జీవం', మానవ ఉనికికిగల ప్రత్యేకతలు ఏవీ లేవు. కాని ఈ మృత పదార్థాలు, జీవంలేని పదార్థాలను ఒకచోట చేర్చి మిమ్మల్ని సజీవమయిన, సచేతనమయిన ప్రాణిగా తయారుచేయడం జరిగింది. ఈ పదార్థాల ఆహారమే మళ్ళీ మీ శరీరంలోకి వెడుతుంది. శరీరంలో దాని ద్వారా పురుషుల్లో వీర్యబీజాలు, స్త్రీలలో అండకణాలు తయారవుతాయి. వాటి కలయిక వల్ల మీలాంటి సజీవమయిన, సచేతనమయిన మానవులు ప్రతిరోజూ తయారయి వెలువడుతున్నారు.

మీ చుట్టుపట్లనున్న నేలను గమనించండి. అసంఖ్యాకమయిన, విభిన్న పదార్థాల విత్తనాలను గాలులు, పక్షులు పలుచోట్ల వ్యాపింపజేసి ఉంటాయి. అసంఖ్యాక మయిన విభిన్న పదార్థాల వ్రేళ్ళు నేలలో పాతుకుపోయి ఉంటాయి. వీటన్నింటి లోనూ వృక్షరాశి సజీవమయి వ్యక్తమయ్యే అవకాశం ఎక్కడా కానరాదు. మీ చుట్టుప్రక్కల్లోని బీడువారిన నేల ఈ లక్షలాది 'మృత' కణాల గోరీగా రూపొంది ఉంటుంది. కాని ఒక్క నీటి తుంపర పడగానే అన్ని వైపులా జీవకళ తొణికిస లాడుతూ దర్శనమిస్తుంది. ప్రతి చచ్చిపోయిన వేరు తన గోరి నుండి బ్రతికి లేస్తుంది. ప్రతి ప్రాణంలేని విత్తనం ప్రాణంపోసుకుని మొక్క రూపం ధరించి వస్తుంది. ఇలా మృతులు జీవం పొంది లేవడం, ప్రతి వర్షాకాలంలోనూ మీ కళ్ళ ముందరే సంభవిస్తూ ఉంటుంది.

ఈ పరిశీలనల ద్వారా రుజువయ్యే మూడవ విషయం, "అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు" అన్న అంశం. విశ్వంలోనూ అన్నీ వదలి కేవలం మన ఈ భూమినే తీసుకోండి, భూమిలోనూ సమస్త వాస్తవాలను, సంఘటనల్ని వదలి కేవలం మానవుల్ని, వృక్షరాశినే తీసుకోండి, వీటి మనుగడపైనే దృష్టి సారించండి. వీటిలో ఆయన మహిమల అద్భుతాలు అనన్యమయినవి కనిపిస్తాయి. వాటిని చూసిన తరువాత, దేవుడు నేడు చేస్తూ ఉండగా మనం చూస్తూ ఉన్నదే చేయగలడని, రేపు ఆయన మరేదయినా చేయదలిస్తే చేయలేడని బుద్ధిమంతుడెవడయినా అనగలడా? దేవుడయితే పరమోన్నత శక్తి. మానవుడినే చూడండి, గత శతాబ్ది వరకు, నేలపై నడిచే వాహనాలే చేయగలడని జనులు అనుకునేవారు. గాలిలో ఎగిరే వాహనాలు తయారు చేయడం అతని వల్ల అయ్యే పని కాదని అనుకునేవారు. కాని నేడు గాలిలో ఎగురుతున్న విమానాలు, మానవ 'అవకాశాల' హద్దులను నిర్ణయించడంలో జనుల ఊహలు ఎంత తప్పయినవో రుజువు చేసివేశాయి. అలాంటప్పుడు ఎవడయినా నేడు దైవం చేస్తున్నట్లు తనకు తెలిసిన కార్యకలాపాలను చూసి దేవునికి అవకాశాల హద్దులు కొన్నింటిని నిర్ణయిస్తే, ఆయన చేస్తూ ఉన్నదే చేయగలడని అంతే తప్ప మరేమీ చేయలేడని అంటే, అతను కేవలం తన బుద్ధి సంకుచితత్వాన్ని రుజువు చేస్తున్నాడు. అంతేతప్ప, దేవుని సామర్థ్యాధికారం అతను కట్టిన హద్దుల్లో బందీగా నిలువ జాలదు.

## ప్రళయ ఘడియ వచ్చి తీరుతుంది...

నాలుగు, అయిదవ విషయాలు. అంటే, "ప్రళయ ఘడియ వచ్చి తీరుతుంది" అనేది, "చనిపోయి సమాధులలోకి చేరిన వారినందరినీ అల్లాహ్ తప్పకుండా ప్రభవింపజేసి లేపుతాడు" అనేది. ఇవి పైన పేర్కొనబడిన మూడు భూమికల సహేతుక పరిణామాలు. అల్లాహ్ కార్యకలాపాలను ఆయన మహిమల కోణంలో చూస్తే, ఆయన ఎప్పుడు తలచుకుంటే అప్పుడే ప్రళయం నెలకొలపగలడని మన మనస్సే సాక్ష్యమిస్తుంది. ఆయన కోరుకుంటే, మునుపు తాను లేమి నుండి ఉనికిలోకి తెచ్చిన మృతులనందరినీ మళ్ళీ బ్రతికించగలడని కూడా మనస్సు పలుకుతుంది. ఆయన పనుల్ని ఆయన వివేచనా కోణంలో చూసినట్లయితే మన బుద్ధే సాక్ష్యం పలుకుతుంది– ఈ రెండు పనులు కూడా

ఆయన తప్పక చేసి తీరుతాడని, అలా చేయకపోతే ఔచితీవిజ్ఞతల ఆవశ్యకతలు నెరవేరవు, ఒక వివేచనాపరుడు వివేచన కోరే అగత్యాలను తీర్చకపోవడమన్నది అసంభవం. మానవునికి ప్రాప్తమయిన పరిమిత వివేచన, విజ్ఞతల ఫలితాన్ని మనం చూస్తూనే ఉన్నాము – మనిషి తన ధనం, ఆస్తి, వ్యాపారం, ఎవరికి అప్పగించినా అతన్నుండి ఎప్పుడో ఒకప్పుడు లెక్కలు తీసుకుంటాడు. అంటే అప్పగింతకు, లెక్కలు చూడటానికీ మధ్యన ఒక అవినాభావ సహేతుక సంబంధం ఉంది. దాన్ని మానవుని పరిమిత విజ్ఞత కూడా ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించదు. ఈ విజ్ఞత కారణంగానే మనిషి ప్రయత్నపూర్వకంగా, అసంకల్పితంగా చేసిన పనుల మధ్య వ్యత్యాసాన్ని పాటిస్తాడు, ప్రయత్న పూర్వకంగా చేసే పనులకు నైతిక బాధ్యతా భావనతో సంబంధం కల్పిస్తాడు. ఆచరణల్లో మంచీ చెడుల విభేదాన్ని పాటిస్తాడు. మంచి ఆచరణల ఫలితానికి ప్రశంస, బహుమానాల రూపంలో పొందాలని చూస్తాడు, చెడు పనులకు శిక్ష తప్పనిసరి అని భావిస్తాడు, వీటికోసం ఒక న్యాయ వ్యవస్థను సయితం స్థాపిస్తాడు. మానవుడిలో ఈ విజ్ఞతను సృజించిన సృష్టికర్త, తాను స్వయంగా దానికి దూరమయి వ్యవహరిస్తాడని నమ్మశక్యమవుతుందా? ఇన్ని వస్తుసామగ్రి గల తన ఈ మహోన్నత ప్రపంచాన్ని మానవునికి ఇన్నిన్ని అధికారా లతో అప్పగించివేసి ఆయన పూర్తిగా మరచిపోయాడా, దీనికి లెక్కలు ఎన్నడూ అడగడా? ఇది నమ్మడం సాధ్యమా? మానవుడు తాను చేసిన ఏ దుష్ట క్రియలకు శిక్షను తప్పించుకున్నా లేదా వాటికి తగినంత శిక్ష దొరకకపోయినా వాటిని ప్రశ్నించేందుకు ఎప్పుడయినా న్యాయస్థానమంటూ ఏదీ ఏర్పడదని మతిస్థిమిత మున్న ఏ మనిషి బుద్ధి అయినా అంగీక రిస్తుందా? అలాగే ఏ సత్కార్యాలకయితే న్యాయవంతమయిన బహుమానాలు ప్రాప్తం కాలేకపోయాయో అవి సదా అలా ఉపేక్షితంగా ఉండిపోవలసిందే అని బుద్ధి అంగీకరించగలదా? ఇలా జరగరాదని ఒప్పుకుంటే, ప్రళయం, మరణానంతర జీవితం కూడా వివేచనా పరుడయిన దేవుని విజ్ఞతకు తప్పనిసరి ఆవశ్యకతలని అంగీకరించాలి. అవి నెరవేరడం కాదు, నెరవేరకపోవడమే ఆసాంతం బుద్ధికీ హేతువుకూ అందని విషయం.

# మీరు కృతజ్ఞతలు తెలపరా?

**మానవ సృష్టిని ఆయన గారమన్నుతో ప్రారంభించాడు. ఆపైన అతని సంతతిని అల్పమయినటువంటి ద్రవపదార్థ సారం ఆధారంగా నడిపాడు.[1] పిదప అతన్ని నఖశిఖ పర్యంతం తీర్చిదిద్దాడు.[2] అందులో తన ఆత్మను ఊదాడు,[3] మీకు చెవులనిచ్చాడు. కళ్లనిచ్చాడు, మరి గుండెలనిచ్చాడు.[4] మీరు బహుస్వల్పంగానే కృతజ్ఞులవుతారు. (32 : 7-9)**

**భావార్థం :**

1. ఆయన నేరుగా తన సృజన క్రియ (Direct Creation)తో మానవుణ్ణి సృష్టించాడు. ఆ తరువాత స్వయంగా ఆ మానవునిలోనే సంతానోత్పత్తి శక్తిని పొందుపరిచాడు. అతని ఇంద్రియంతోనే అటువంటి మానవులే పుడుతూ ఉంటారు. ఒక మహత్తు ఏమిటంటే, భూమిలోని అంశాల సారాన్నే ప్రోగుచేసి ఒక సృష్టిపరమయిన ఆదేశంతో అందులో జీవం, చేతన, బుద్ధినీ సృజించాడు. తద్వారా మానవుడివంటి దిగ్భ్రాంతి కలిగించే సృష్టి ఉనికిలోకి వచ్చేసింది. మరో మహత్తు ఏమిటంటే, మున్ముందు ఇంకా మానవుల పుట్టుక కోసం ఒక వింతమయిన యంత్రాంగం స్వయంగా మానవ నిర్మాణంలోనే అమర్చాడు. దాని నిర్మాణ మిశ్రమం, దాని కార్యనిర్వహణాపటిమను చూసి బుద్ధి విస్మయచకితం అవుతుంది.

   తొలి మానవుడు నేరుగా సృజించబడ్డాడన్న విషయాన్ని విశదపరిచే ఆయత్‌లలో ఈ ఆయత్ కూడా ఒకటి. డార్విన్ నాటి నుంచి శాస్త్రజ్ఞులు ఈ భావన పట్ల చాలా ఏవగింపు ప్రదర్శిస్తారు. ఎంతో హేయంగా దీన్ని ఒక అశాస్త్రీయమయిన సిద్ధాంతంగా పరిగణించి ప్రక్కన పడవేస్తారు. కాని మానవుడిని కాకపోయినా, సమస్త జీవకోటిని కాకపోయినా, మొట్టమొదటి జీవ కణాన్ని నేరుగా సృష్టించే విషయాన్నయితే వారు తప్పించుకోలేరు. ఈ సృష్టిని సయితం అంగీకరించకపోతే జీవితం అన్నది కేవలం ఒక యాదృచ్ఛిక ఘటనగా ప్రారంభమయిందన్న అత్యంత అర్థరహితమయిన మాటను అంగీకరించవలసి

ఉంటుంది. వాస్తవానికి ఒక కణం (Cell) జీవిలోని అతి సాధారణమయిన జీవన రూపం కూడా ఎంతో చిక్కులతో, సున్నితమయిన విజ్ఞతతో నిండుకుని ఉంది. దీనిని యాదృచ్ఛిక ఘటన అనడం, పరిణామ క్రమ సిద్ధాంతవాదులు సృష్టి సిద్ధాంతాన్ని ఎంతగా అశాస్త్రీయమని అంటారో అంతకన్నా లక్షలాది రెట్లు అధికంగా అశాస్త్రీయమయినది. తొలి జీవకణం నేరుగా సృష్టిక్రియ ద్వారా పుట్టిందని ఒక్కసారికి మనిషి అంగీకరిస్తే ఇక ప్రతి జీవరాశికి చెందిన తొలి ప్రాణి సృష్టికర్త చేసిన సృష్టిక్రియ ద్వారా పుట్టినట్లు అంగీకరించడంలో ఉన్న తప్పేమిటీ? ఆ తరువాత సృష్టిరాశుల సంతతి పునరుత్పత్తి (Procreation) కి సంబంధించిన విభిన్న రూపాలలో కొనసాగిందని ఒప్పుకోవడంలో తప్పేమిటి? ఈ మాటను స్వీకరించడం వల్ల డార్వినిజం ధ్వజవాహకుల సకల శాస్త్రీయ కవిత్వం ఎంతగా మొరపెట్టుకున్నప్పటికీ వాళ్ల పరిణామ క్రమం సిద్ధాంతాలలో అపరిష్కృతంగా ఉండిపోయిన అనేక చిక్కుముడులు వీడిపోతాయి.

2. అంటే, ఒక అత్యంత సూక్ష్మ జీవి స్థాయినుంచి పెంచి పూర్తి మానవాకారం లోకి చేర్చాడు, ఆ శరీరాన్ని సమస్త అవయవాలతో సకల అంగాలతో పాటు పరిపూర్ణం చేశాడు.

3. ఆత్మ అంటే కేవలం ప్రాణం అని అర్థం కాదు. ప్రాణం మూలంగానే జీవరాశల శరీర యంత్రం కదులాడుతుంది. కాని ఇక్కడ దీని ఉద్దేశం వేరు. ప్రత్యేక మయిన మూలాంశం. అది ఆలోచన, వివేచన, చేతన, విచక్షణ, బుద్ధి, నిర్ణయ, స్వీకార అధికారాలు కలిగిన అంశం అన్న మాట. దీని మూలంగానే మానవుడు ఇతర భూ సృష్టితాలలో ఓ ప్రత్యేక విలక్షణ వ్యక్తిత్వం, 'అహం' గల వ్యక్తిత్వం, ప్రాతినిధ్య స్థాయిగల అస్తిత్వంగా రూపొందుతాడు. ఈ ఆత్మను దేవుడు తన ఆత్మగా పేర్కొనడంలోగల అర్థం, అది ఆయన స్వామ్యంలోనిదే కావచ్చు; దాన్ని ఆ పవిత్ర అస్తిత్వంతో సంధానపరచడం ఏ వస్తువు అయినా దాని స్వామితో సంబంధం కలిగి ఆయనకు చెందిన వస్తువుగా పరిగణించటం వంటిదే కావచ్చు; లేదా దీని భావం, మానవునిలో జనించిన జ్ఞానం, ఆలోచన, చేతన, సంకల్పం, నిర్ణయం అధికారం తదితర లక్షణాలన్నీ పరమ ప్రభువు అల్లాహ్ గుణగణాల ఛాయలే కావడమయినా కావచ్చు. వీటి మూలస్థానం భౌతిక పదార్థాల ఏ సంచయనమూ కాదు, పరమ ప్రభువు అల్లాహ్ అస్తిత్వమే.

అల్లాహ్ జ్ఞానం ద్వారానే ఇతనికి జ్ఞానం ప్రాప్తమయింది, అల్లాహ్ విజ్ఞతలో నుంచే ఇతనికి వివేచన లభించింది, అల్లాహ్ అధికారంలోనిదే ఇతనికి లభించిన అధికారం కూడా. ఈ లక్షణాలు జ్ఞానహీనమయిన, వివేకశూన్య మయిన, అధికార రహితమయిన మూలం నుండి మానవునిలో పుట్టలేదు.

4. ఇది ఎంతో సూక్ష్మమయిన, సున్నితమయిన శైలి. ఆత్మను ఊదే ముందు మానవుని ప్రస్తావన అంతా ప్రథమపురుష'లో సాగింది: 'అతన్ని సృష్టించాడు', 'అతని సంతతిని నడిపాడు', 'అతన్ని నఖశిఖ పర్యంతం తీర్చిదిద్దాడు', 'అందులో ఆత్మను ఊదాడు' అంత వరకు మానవుడు సంబోధనకు అర్హుడు కాలేదు. ఇక ఆత్మ ఊదిన తరువాత ఇప్పుడు అతన్ని సంబోధించి, 'మీకు చెవులనిచ్చాడు' మీకు కళ్లనిచ్చాడు', 'మీకు గుండెలనిచ్చాడు' అని చెప్పడం జరిగింది. ఆత్మగలవాడయిన తరువాతనే అతను సంబోధనకు అర్హుడయ్యాడు.

చెవులూ, కళ్లూ అంటే మానవుని జ్ఞానసముపార్జనా మార్గాలన్నమాట. జ్ఞాన సముపార్జనా మార్గాలలో రుచి చూడటం, స్పర్శించడం, వాసన చూడటం కూడా ఉన్నప్పటికీ, చూపు, వినికిడి ఇతర ఇంద్రియాలకన్నా ఘనమయినవి, ప్రముఖమయిన మార్గాలు. అందువల్ల ఖుర్ఆన్‌లో పలుచోట్ల ఈ రెంటికీ దైవం అనుగ్రహించిన ప్రముఖ వరప్రసాదాలుగా ముందుచడం జరిగింది. ఆ తరువాత 'గుండె' అన్నది మనస్సు (Mind) అది ఈ ఇంద్రియాల ద్వారా గ్రహించిన జ్ఞానాన్ని క్రోడీకరించి వాటి ద్వారా ఫలితాలను ప్రతిఫలింప జేస్తుంది. ఇంకా ఆచరణకు వీలయిన మార్గాల్లో ఒకదాన్ని ఎన్నుకుంటుంది. దాన్ని అనుసరించే నిర్ణయం గైకొంటుంది.

**ఆత్మ అంటే కేవలం ప్రాణం అని అర్థం కాదు. ప్రాణం మూలంగానే జీవరాశుల శరీర యంత్రం కదులాడుతుంది. కాని ఇక్కడ దీని ఉద్దేశం వేరు. ప్రత్యేక మయిన మూలాంశం. అది ఆలోచన, వివేచన, చేతన, విచక్షణ, బుద్ధి, నిర్ణయ, స్వీకార అధికారాలు కలిగిన అంశం అన్న మాట. దీని మూలంగానే మానవుడు ఇతర భూ సృష్టితాలలో ఓ ప్రత్యేక విలక్షణ వ్యక్తిత్వం, 'అహం' గల వ్యక్తిత్వం, ప్రాతినిధ్య స్థాయిగల అస్తిత్వంగా రూపొందుతాడు.**

# జీవితపు దశలు..

**ఆయనే కదా మిమ్మల్ని మట్టితో సృష్టించాడు, తరువాత రేతస్సు బిందువుతో, తరువాత రక్తపు ముద్దతో, తరువాత ఆయన మిమ్మల్ని శిశువు రూపంలో వెలికి తెస్తాడు, మిమ్మల్ని పెద్దవారిగా చేస్తాడు, మీరు మీ పూర్ణ శక్తికి చేరుకోవాలని, పిదప ఇంకా పెంచుతాడు మీరు వృద్ధాప్యానికి చేరుకోవాలని. మరి మీలో ఒకడు ముందే తిరిగి రప్పించుకోబడతాడు.[1] ఇదంతా మీరు నిర్ణీత సమయానికి చేరుకోవడానికే[2]; ఇంకా మీరు యదార్తాన్ని గ్రహించ డానికే[3]. ఆయన జీవనాన్ని ప్రసాదించేవాడు, ఆయనే మృత్యువునూ ఇచ్చే వాడు. ఆయన ఏ విషయాన్ని నిర్ణయించినా కేవలం ఒక ఆదేశమిస్తాడు అది నెరవేరాలని, అది నెరవేరుతుంది.** ***(40 : 67)***

**భావార్థం :**

1. అంటే ఒకరు పుట్టక మునుపు, మరొకరు యవ్వనానికి చేరుకోక మునుపు, ఇంకొకరు వృద్ధాప్యానికి చేరుకోక మునుపు చనిపోతారు.

2. నిర్ణీత సమయం అంటే మృత్యు సమయమయినా కావచ్చు, లేదా మానవు లంతా తిరిగి లేచి తమ దైవం సన్నిధానంలో హాజరయ్యే సమయమయినా కావచ్చు. మొదటి అర్థమయితే భావం, అల్లాహ్ ప్రతి మానవునికి జీవితపు విభిన్న దశలగుండా సాగనిచ్చి ఆ ప్రత్యేక గడియ వరకు తీసుకువెడతాడు. ఆ ఘడియను ఆయన ప్రతి ఒక్కరికీ మరలిపోవడానికి నిర్ణయించి ఉంచాడు.

ఆ సమయం రాకముందు ప్రపంచం మొత్తం కలసి ఎవరినయినా చంపాలని అనుకున్నా చంపజాలదు. ఆ సమయం వచ్చేసిన తరువాత ప్రపంచంలోని శక్తులన్నీ కలసి ఎవరినయినా సజీవంగా ఉంచే ప్రయత్నం చేసినా ఫలవంతం కాలేవు. రెండవ అర్థమయితే భావం, ఈ జగతి హంగామా అంతా మీరు మరణించి మట్టి అయిపోవడానికి, నశించిపోవడానికి ఏర్పరచబడలేదు. జీవితపు ఈ విభిన్న దశల గుండా మిమ్మల్ని సాగనిచ్చేది, మీరంతా ఆయన నిర్ణయించిపెట్టిన ఆ సమయాన ఆయన సమక్షంలో హాజరవ్వాలని మాత్రమే.

3. అంటే జీవితపు ఈ విభిన్న దశల గుండా మిమ్మల్ని సాగనిచ్చేది, మీరు పశువుల్లా బ్రతకడానికి, పశవుల్లానే మరణించడానికి కాదు. అల్లాహ్ మీకు ప్రసాదించిన బుద్ధినుపయోగించి ఈ వ్యవస్థను అర్థం చేసుకోవడానికి. ఇందులో స్వయంగా మీ వ్యక్తిత్వం పైన ఈ పరిస్థితులు ప్రభావం చూపుతాయి –భువిలోని జీవం లేని పదార్థాలలో జీవితం వంటి వింతయిన విచిత్రమయిన అంశం పుట్టడం, తరువాత ఇంద్రియ బిందువులోని ఒక సూక్ష్మ క్రిమి ద్వారా మానవుని వంటి ఆశ్చర్యకరమయిన సృష్టిరాశి ఉనికిలోకి రావడం, తరువాత తల్లి కడుపులో గర్భం దాల్చిన ఘడియ నుండి ప్రసవం జరిగే సమయం వరకు లోలోనే మానవుని పోషణ జరగడం, అతని లింగం, రూపం, ఆకారం, శరీర నిర్మాణం, అతని మానసిక ప్రత్యేకతలు, అతని శక్తులు, సామర్థ్యాలు, సర్వమూ అక్కడే నిర్ణయమవడం, అవి ఏర్పడటంలో ప్రపంచంలోని ఏ శక్తీ జోక్యం చేసుకోలేకపోవడం దేన్ని సూచిస్తున్నాయి? ఇంతేకాదు, ఇంకా ఎవరి గర్భస్రావం జరగాలని ఉందో వారి గర్భస్రావమే జరిగి తీరుతుంది; ఎవరు బాల్యంలో మరణించవలసి ఉందో వారు బాల్యంలోనే మరణిస్తారు – అతను ఒక మహారాజు గారి పిల్లవాడయినా అంతే; మరెవరయితే యవ్వనంలో లేదా వృద్ధాప్యంలో అడుగిడవలసి ఉందో, ఎన్ని ప్రమాదకరమయిన పరిస్థితులున్నా అన్నింటినీ దాటుకుని, వాటిలో బాహ్యంగా మృత్యువు నిశ్చయం అన్నట్టు అనిపించినా, ఆ వయసుకు చేరుకునే తీరుతాడు; ఎవరు ఏ వయసులోని ప్రత్యేక దశలో మరణించవలసి ఉందో ఆ దశలో అతను ప్రపంచంలోని అత్యుత్తమ ఆసుపత్రిలోనూ, అత్యుత్తమ డాక్టర్ల చికిత్స

పొందుతూ కూడా మరణించే తీరుతాడు– ఈ విషయాలన్నీ చాటిచెప్పేదేమిటీ, మన జీవన్మరణాల సూత్రం ఓ పరమ శక్తిమాన్యుడయిన ప్రభువు చేతిలో ఉందన్న యదార్థాన్ని సూచించడం లేదా? మరి ఒక పరమ శక్తిమాన్యుడయిన ప్రభువు మన జీవన మరణాలను శాసిస్తున్నాడన్నదే వాస్తవమయినప్పుడు, మరి ఒక ప్రవక్త లేదా ఒక వలీ (మహాపురుషుడు) లేదా దైవదూత, లేదా గ్రహం, ఉపగ్రహం మరే విధంగా మన దాస్యానికీ ఆరాధనకూ పాత్రుడయ్యాడు? ఒక దాసునికి ఈ స్థానం ఎప్పుడు ప్రాప్తమయిందనీ మనం అతన్ని ప్రార్థించడానికి, మన భాగ్య నిర్మాణానికీ దాని విచ్ఛిత్తికీ సర్వాధికారి అతనేనని అంగీకరించడానికీ? మరో మానవ శక్తికి ఈ హోదా ఎలా ప్రాప్తమయింది - మనం దాని చట్టాన్నీ, అది నిర్ణయించిన విధి నిషేధాలను, అది స్వయంగా కల్పించిన ధర్మాధర్మాలను మారు పలకకుండా అనుసరించడానికీ?

**జీవితపు ఈ విభిన్న దశల గుండా మిమ్మల్ని సాగనిచ్చేది, మీరు పశువుల్లా బ్రతకడానికి, పశవుల్లానే మరణించడానికి కాదు. అల్లాహ్ మీకు ప్రసాదించిన బుద్ధినుపయోగించి ఈ వ్యవస్థను అర్థం చేసుకోవడానికి. ఇందులో స్వయంగా మీ వ్యక్తిత్వం పైన ఈ పరిస్థితులు ప్రభావం చూపుతాయి**

**భువిలోని జీవం లేని పదార్థాలలో జీవితం వంటి వింతయిన విచిత్రమయిన అంశం పుట్టడం, తరువాత ఇంద్రియ బిందువులోని ఒక సూక్ష్మ క్రిమి ద్వారా మానవుని వంటి ఆశ్చర్యకరమయిన సృష్టిరాశి ఉనికిలోకి రావడం, తరువాత తల్లి కడుపులో గర్భం దాల్చిన ఘడియ నుండి ప్రసవం జరిగే సమయం వరకు లోలోనే మానవుని పోషణ జరగడం, అతని లింగం, రూపం, ఆకారం, శరీర నిర్మాణం, అతని మానసిక ప్రత్యేకతలు, అతని శక్తులు, సామర్థ్యాలు, సర్వమూ అక్కడే నిర్ణయమవడం, అవి ఏర్పడటంలో ప్రపంచంలోని ఏ శక్తీ జోక్యం చేసుకోలేకపోవడం దేన్ని సూచిస్తున్నాయి?**

# జీవన వైవిధ్యం

**(మేము) మిమ్మల్ని (స్త్రీ-పురుషుల) జంటలు జంటలుగా పుట్టించాము.**
***(78 : 8)***

**భావార్థం :**

అంటే, ఒక అల్పమయిన నీటి చుక్క ద్వారా మానవుడి వంటి విచిత్రమయిన సృష్టి నిర్మించి నిలబెట్టడమే గొప్ప మహిమ అనుకుంటే అంతకన్నా విచిత్రమయిన మహిమ ఏమిటంటే, మానవుల్లో కూడా ఒకే నమూనా కాదు రెండు వేర్వేరు నమూనాలు (స్త్రీ పురుషులు) చేశాడు. వారు మానవులుగా ఒకటే గాని శారీరక మానసిక ప్రత్యేకతల రీత్యా చాలా భిన్నమయిన వారు. ఈ భిన్నత్వం కారణంగా ఆ రెండు నమూనాలు పరస్పరం విరుద్ధం కావు, వ్యతిరేకం కావు, ఒకదానికొకటి పూర్ణకాలు. కాని ఈ జతల్ని కలిపితే వింతయిన సంతులనంతో (ఇందులో మరెవరి ఏ ఉపాయానికి కూడా ఏ మాత్రం స్థానం లేదు) ప్రపంచంలో పురుషులనూ సృష్టిస్తున్నాడు, స్త్రీలనూ సృష్టిస్తున్నాడు. వీరి ద్వారా సంబంధాల పరంపర మొదలవుతుంది. కొడుకులు, మనవళ్లు, ఇతర ఇండ్ల నుండి ఇంటి కోడళ్లను తెచ్చేవారు పుడతారు. వారి ద్వారా మరో పరంపర మొదలవుతుంది. కూతుళ్లు, మనుమరాళ్ల క్రమం ప్రారంభమవుతుంది. వారు ఇతర ఇండ్లకు కోడళ్లుగా వెడతారు. ఇలా కుటుంబాలతో కుటుంబాలకు సంబంధాలు ఏర్పడి, దేశాలకు దేశాలే ఒక సంతతి, ఒక నాగరికతతో ముడివడిపోతారు.

ఇక్కడ అతి సూక్ష్మంగా ఒక విషయాన్ని సూచనప్రాయంగా తెలుపడం జరిగింది. ఈ జీవన కర్మాగారంలో ప్రత్యేక విజ్ఞతా ఔచిత్యాలు పని చేస్తున్నాయి. ఈ విధానం ప్రకారమే ఇక్కడ వైవిధ్యం ఉంది, ఈ వైవిధ్యాల కలయిక ద్వారానే సకల ఫలితాలు వెలువడుతాయి. అందువల్ల నీకు ఎదురవుతున్న ఈ విరోధం పట్ల ఆందోళన చెందకు. ఇది కూడా కడకు ఓ ఫలప్రదమయ్యే అంశమే.

**ప్రతి మానవుడు ఏ పదార్థాలతో నిర్మించబడతాడో అవన్నీ భూమి నుండి పరిగ్రహించబడినవే, అయితే ఈ సృష్టి క్రియను ఇంద్రియ బిందువుతో ప్రారంభించడం జరుగుతుంది. లేదా దీనికి మరో భావం, మానవాళి ప్రారంభ మయింది ఆదమ్ (అలైహిస్సలామ్) ద్వారా, ఆయన నేరుగా మట్టితోనే నిర్మించబడ్డారు, తరువాత మానవ సంతానపరంపర ఇంద్రియ బిందువుతో కొనసాగింది.**

ప్రళయం, మరణానంతర జీవితం కూడా వివేచనా పరుడయిన దేవుని విజ్ఞతకు తప్పనిసరి ఆవశ్యకతలని అంగీకరించాలి. అవి నెరవేరడం కాదు, నెరవేరకపోవడమే ఆసాంతం బుద్ధికీ హేతువుకూ అందని విషయం.

# అందమైన రూపం..

**(ఆయనే) మీ రూపకల్పన చేశాడు, మరి దాన్ని అత్యుత్తమంగా రూపొందించాడు, మరాయన వైపునకే చివరికి మీరు వరలవలసి ఉంది.** ***(64 : 3)***

**భావార్థం :**

ఈ విశ్వంలో మానవుణ్ణి అల్లాహ్ అత్యుత్తమ రూపంలో సృజించాడు అన్నది. రూపం అంటే కేవలం మానవుని ముఖం అన్నది కాదు, దీని ఉద్దేశం, అతని పూర్తి శారీరక నిర్మాణం, ప్రపంచంలో పనిచేయడానికి అతనికి ప్రసాదించబడిన అతని శక్తులు, సామర్థ్యాలు కూడా ఇందులో చేరి ఉన్నాయి. ఇలా రెండు విధాలా మానవుణ్ణి భువిలోని సృష్టిరాశుల్లోకెల్లా అన్నింటికన్నా ఉత్తమ రూపంలో సృజించడం జరిగింది. ఈ కారణంగానే భువిలోను దాని చుట్టుపట్లనూ ఉన్న వాటన్నింటిపైనా అతను తన అధికారం చెలాయించగల యోగ్యత పొందాడు. అతనికి నిలువుటెత్తు ఇవ్వబడింది, అతను నడవడానికి అత్యంత సముచితమయిన కాళ్లు ఇవ్వబడ్డాయి. అతను పని చేయడానికి అనువయిన చేతులు ఇవ్వబడ్డాయి. అతను అన్ని విధాల సమాచారం తెలుసుకోగలందులకు సరిపోయే జ్ఞానేంద్రియాలు, ఇతర యంత్రాలు ఇవ్వబడ్డాయి. ఆలోచించే, అవగతపరచుకునే, సమాచారాలను సేకరించి వాటి ద్వారా ఫలితాలను గ్రహించగలిగే ఉన్నతస్థాయి బుద్ధినివ్వడం జరిగింది. అతనికి ఒక నైతిక స్పృహ, వివేచన, విచక్షణా శక్తి ఇవ్వబడ్డాయి. వీటిమూలంగా అతను మంచీ చెడులు, సవ్య అపసవ్యాల మధ్య వ్యత్యాసాన్ని గ్రహిస్తాడు. అతనికి నిర్ణాయకశక్తీ ఇవ్వబడింది; దాన్ని వినియోగించుకుని అతను ఆచరణా పథాన్ని స్వయంగా ఎన్నుకుంటాడు.

# ఇస్లామ్ సమాచార కేంద్రము
# ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఐఐసి)

IIC
Discover Islam
Explore, Don't Ignore

www.iichyderabad.org

# Islamic Information Center

ఇస్లామ్ ధర్మానికి సంబంధించిన సమాచారం, అపోహలు, అపార్థాలను దూరం చేయడం కోసం ఏర్పాటు చేయబడిన మొట్టమొదటి ఇస్లామిక్ కాల్ సెంటర్.

తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తమిళం, కన్నడ, మరాఠి, బెంగాలీ భాషలలో మీ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు....

ముస్లిమ్ మహిళలు పరదా ఎందుకు ధరిస్తారు?
రమజాన్ నెలలో ఎందుకు ఉపవాసం ఉంటారు?
వడ్డీ, మద్యపానం, జూదం ఇస్లామ్‌లో ఎందుకు నిషేధం?

ఇలా ఎన్నో.... సందేహాల సమాధానాల కోసం
ఈ రోజే మా కాల్ సెంటర్‌కు ఉచితంగా ఫోన్ చేయండి.

టోల్ ఫ్రీ



**1800 572 3000**



________oo________

ఉదయం 8 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మా కాల్ సెంటర్ పని చేస్తుంది.

మీ మొబైల్ ఫోన్ నుండి లేదా ల్యాండ్ లైన్ నుండి మా టోల్ ఫ్రీ నెంబర్ **1800 572 3000**కు ఉచితంగా ఫోన్ చేసి మీ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ఇస్లామ్ కు సంబంధించిన సరైన పరిజ్ఞానాన్ని పొందవచ్చు.

**Toll Free 1800 572 3000**

# ఇస్లామ్ సమాచార కేంద్రము
# ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఐఐసి)

ఇస్లామ్ ధర్మానికి సంబంధించిన సమాచారం, అపోహలు, అపార్థాలను దూరం చేయడం కోసం ఏర్పాటు చేయబడిన మొట్టమొదటి ఇస్లామిక్ కాల్ సెంటర్.

తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తమిళం, కన్నడ, మరాఠి, బెంగాలీ భాషలలో మీ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు....

ముస్లిమ్ మహిళలు పరదా ఎందుకు ధరిస్తారు?

రమజాన్ నెలలో ఎందుకు ఉపవాసం ఉంటారు?

వడ్డీ, మద్యపానం, జూదం ఇస్లామ్‌లో ఎందుకు నిషేధం?

ఇలా ఎన్నో.... సందేహాల సమాధానాల కోసం

ఈ రోజే మా కాల్ సెంటర్‌కు ఉచితంగా ఫోన్ చేయండి.

టోల్ ఫ్రీ



**1800 572 3000**



________oo________

IIC

Discover Islam

Explore, Don't Ignore

www.iichyderabad.org

# Islamic Information Center

ఉదయం 8 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మా కాల్ సెంటర్ పని చేస్తుంది.

మీ మొబైల్ ఫోన్ నుండి లేదా ల్యాండ్ లైన్ నుండి మా టోల్ ఫ్రీ నెంబర్ 1800 572 3000కు ఉచితంగా ఫోన్ చేసి మీ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ఇస్లామ్ కు సంబంధించిన సరైన పరిజ్ఞానాన్ని పొందవచ్చు.

Toll Free **1800 572 3000**

# Human life (Telugu)

## TIP : 353

ప్రతి ఒక్కరి ఉనికి, పెరుగుదల ఒక్కొక్క దశ ఆయన సంకల్పపూర్వక మయిన నిర్ణయంపైనే నెరవేరుతుంది. ఇదంతా ఒక క్రమబద్ధమయిన నియమం ప్రకారం జరుగుతుందని కొందరు అంటారు. దీన్ని ఒక గుడ్డిది, చెవిటిది, బుద్ధిలేనిది, సంకల్ప శూన్యమయినదయిన 'ప్రకృతి' నడిపిస్తోందనీ అంటారు. కాని వారు కళ్ళు తెరచి చూస్తే వారికీ కనిపిస్తుంది– ఒక్కొక్క మానవుడు ఏ విధంగానయితే ఉనికిలోకి వస్తాడో, అతడు ఏ విధంగా తన ఉనికికి సంబంధించిన విభిన్న దశలను దాటి వెడతాడో, పరిశీలిస్తే ఈ ప్రక్రియలో ఒక వివేచనా సంపన్నుడు, సర్వశక్తిమాన్యుడు చేసే సంకల్ప పూర్వకమయిన నిర్ణయం ఎంత గొప్పగా పని చేస్తున్నదో తెలుస్తుంది. మనిషి తినే ఆహారంలో ఎక్కడా మానవ 'బీజం' ఉండదు. అంతేకాదు, అందులో మానవ ఉనికిలోని ప్రత్యేకతల్ని పుట్టించే ఏ పదార్థమూ ఉండదు. ఈ ఆహారం దేహంలోకి చేరి ఒక్కచోట రోమాలుగా మారితే మరో చోట కండరాలు, ఎముకలుగా రూపొందుతుంది. ఓ ప్రత్యేక మయిన చోట చేరి అదే రేతస్సుగా మారు తుంది. అందులో మానవునిగా రూపొందగలిగే సామర్థ్యంగల బీజా లుంటాయి.

TELUGU ISLAMIC PUBLICATIONS TRUST (Regd.)
Sandesha Bhavanam, Lakkadkot, Chatta Bazar, Hyderabad-500 002